విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

సోమవారం 23 డిసెంబరు, 2024. 4 పేజీలు

వివాహ వేడుకలో మంత్రి ఆనం

విశాలంధ్ర- నెల్లూరు:నెల్లూరు నగరంలోని పివిఆర్ కళ్యాణమండపంలో జిల్లా పరిషత్ పరిపాలన అధికారి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రైవేట్ సెక్రటరీ అర్షఫ్ కుమారుని వివాహ వేడుకకు హాజరైన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన మంత్రివివాహ వేడుకకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, అబ్దుల్ అజీజ్, ఆనం వెంకట రమణారెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు ప్రముఖులు, అధికారులు హాజరయ్యారు.

రాళ్లపాడు ప్రాజెక్టు సమస్యను

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గత తొమ్మిది రోజులుగా రాళ్లపాడు ప్రాజెక్టులో ఇబ్బంది కరంగా పరిణమించిన కుడి కాలువ షట్టర్ సమస్యను సంబంధిత శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. రాళ్లపాడులో చివరి పంట పొలాల రైతులకు సైతము నీరు సంపూర్ణంగా అందిస్తామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. రాళ్లపాడు ప్రాజెక్టులో సత్వరమే చేపట్టవలసిన పలు పనులను ఆయన నీటిపారుదల శాఖ అధికారుల నుండి నివేదికలు తీసుకొని సంబంధిత శాఖ మంత్రికి సమర్పించారు. ఆదివారం అదనంగా మరో రెండు పెద్ద మోటార్లతో నీరు సరఫరా చేస్తున్నారు. మొత్తం ఈరోజు నాలుగు పెద్ద మోటర్లు, 75. హార్స్ పవర్ కలిగినవి, నిరంతరాయంగా నీరు సరఫరా చేయనున్నట్లు ఆయన చెప్పారు. దీంతో సాయంత్రానికల్లా 160. క్యూసెక్కుల నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నిమ్మల రామానాయుడు ఆదేశానుసారం నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదివారం ఉదయం రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించారు. ఆయన ప్రాజెక్టు వద్ద 35. నిమిషాల పాటు రాళ్లపాడు రైతులతో పలు అంశాలను చర్చించారు. రైతులకు నీరందించడంలో రాజీ పడబోమన్నారు .కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ కూడా పాల్గొన్నారు.

లోపలి పేజీలలో....

స్మార్ట్ మీటర్లకు ఎటువంటి రుసుము చెల్లించనవసరంలేదు:ఎస్ఈ ....4లో

అద్వైత్ భారత్ నవల ఆవిష్కరణ .....4లో

బలిజల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి .....3లో

మహిళల హక్కులకై నిత్యం పోరాడేది మహిళా సమాఖ్య

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు వి. జయలక్ష్మి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : దేశంలో మహిళల రక్షణకు వారి హక్కులను కాపాడటంలో ముఖ్య పాత్ర పోషించి పోరాటాలు చేసేది ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మాత్రమేనని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు వి. జయలక్ష్మి అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయం ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కందుకూరు మండల జనరల్ బాడీ సమావేశం కారంశెట్టి ఇంద్రజ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు వి జయలక్ష్మి పాల్గొన్నారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జెండాను ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి తుదసి రావమ్మ ఆవిష్కరించారు. అనంతరం ఏఐకేఎస్ రావుల వెంకయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మాన్ని తీసుకొని రావాలని ప్రయత్నాలు చేస్తుందని దానిని అరికట్టాల్సిన అవసరం అందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు ధర్మము వలన మహిళలకు ఉన్న హక్కులు రక్షణ కోల్పోయే ప్రమాదం ఉందని అని అన్నారు. దానివలన మహిళలు సొంతంగా ఆలోచించే హక్కును కోల్పోవడంతో పాటు మహిళ ఇంటి నుండి బయటికి రాని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం లో మంత్రిగా పనిచేస్తున్న అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను సైతం విమర్శించడానికి ధైర్యం చేశాడు అంటే బిజెపి ప్రభుత్వం దేశాన్ని నడిరోడ్డున పెట్టే ప్రయత్నం ఎంత దృఢంగా ఉంటుందో అర్థమవుతుందని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం దేశ ప్రజలపై ముఖ్యంగా మహిళలపై ఉందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు వి జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల రక్షణకు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన వాటిని అమలుపరచడంలో ప్రభుత్వాలు ఇతరమవుతున్నాయని ఆమె ఉద్యమ చేశారు. దేశంలో ఏదో ఒక మూలన మహిళపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అందుకు కారణం ప్రభుత్వ విఫలమైన అని ఆమె దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని పైకి హిందుత్వం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మహిళలను తొక్కిపడేసే ప్రయత్నంలో ఉన్నారని వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం మహిళపై ఉందని ఆమె అన్నారు. ఏ శాఖలోనైనా ఉద్యోగాలు చేసే మహిళలు పై పెత్తనం చలాయించే దిశగా ప్రభుత్వాలు ఉన్నాయని వాటికి నిదర్శనంగా అనేకం బయటపడుతున్నాయని ఆమె అన్నారు. చదువుకునే ఆడపిల్లలను సైతం కీచక ఉపాధ్యాయులు వదలటం లేదని వారిని శిక్షించాల్సిన ప్రభుత్వం వారికి మద్దతు పలుకుతూ చట్టాలను తుంగలో తొక్కుతున్నారని ఆమె ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే మహిళలు చేయి చేయి కలిపి ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి సుదర్సి రావమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రకాశం జిల్లా కార్యదర్శి రావులకొల్లు లక్ష్మీ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయుసి నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కందుకూరు నాయకులు శైలజ, కల్పన, జ్యోతి అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ

విశాలాంధ్ర- కావలి రూరల్: గత పాలకుల నిర్లక్ష్యంతో కావలి మండలంలోని అన్ని గ్రామాల రోడ్లు అధ్వాన స్థితికి చేరి రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది వాహన చోదకులు గాయపడ్డారు. మరికొందరు మృత్యువాతపడ్డారు. సంక్షేమానికి గత ప్రభుత్వం పెద్దపేట వేయడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. రోడ్లపై ప్రయాణించాలంటే వాహన చోదకులకు మృత్యువు పై స్వారీ చేయాల్సిన పరిస్థితి దాపరించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోడ్లపై దృష్టిసారించింది. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కావలి నియోజక వర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామీణ రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. యుద్ధ ప్రాతిపదికన అధ్వానంగా ఉన్న కొన్ని గ్రామాల రోడ్లకు ఎదురు నిధులు మంజూరు చేయించి శరవేగంగా రోడ్ల పనులు చేపిస్తున్నారు. చలంచర్ల పంచాయతీలోని ఉన్న మజీరా గ్రామాలకు రోడ్లు వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. కొన్ని దశాబ్దాల నుండి ఆ పంచాయతీలో రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామాలకు రోడ్లు వేయడానికి ఆర్ అండ్ బి కి చెందిన ప్రభుత్వ భూమి లేకపోవడంతో కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన ఎంతోమంది ప్రజా ప్రతినిధులు అటవీ శాఖ అధికారులతో మాట్లాడి ఫారెస్ట్ భూముల క్లియరెన్స్ తీసుకోవడంలో ఆలసత్వం వహించారు. దాంతో ఆ గ్రామాల ప్రజలు అటవీ రహదారి మార్గం గుండానే ప్రయాణిస్తూ ఇబ్బందులు పడ్డారు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆ పంచాయతీ ప్రజలు పడుతున్న రోడ్డు కష్టాలను తీర్చడానికి ఎంతో కృషి చేశారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొచ్చారు. తొందరలో ఆ పంచాయతీలోని కనెక్టివిటీ రోడ్లకు నిధులు మంజూరు చేయించి రోడ్డు పనులు చేపించడానికి విస్తృతంగా కృషి చేస్తున్నారు. అంతేకాకుండా కావలి నుండి తుమ్మలపెంట రోడ్డు వరకు 14 .6కోట్ల రూపాయలతో రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా కావలి సిరిపురం క్రాస్ రోడ్ నుండి చలంచర్ల వరకు సుమారు 6. 4 కిలోమీటర్ల మేర తారు రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఏఎంసీ గ్రాంట్ నుంచి ఆ రోడ్డు పనులకు 2 కోట్ల 75 లక్షలతో నిధులు ముంజలు చేయించి రోడ్డు పనులను వేగవంతంగా చెపిస్తున్నారు. ఇప్పటికే 8 కల్వర్టులు పూర్తిచేసుకుని రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అదేవిధంగా4 కిలోమీటర్ల మేర చెన్నయపాలెం గ్రామానికి వెళ్లేందుకు 2. కోట్ల75 లక్షలతో రోడ్డు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా రుద్రకోట హైవే నుంచి గ్రామం వరకు 700 మీటర్లు సిసి రోడ్డుకు 30 లక్షలతో రోడ్డు పనులు చేపట్టేందుకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి విస్తృతంగా కృషి చేస్తున్నారు. ఈ గ్రామాల రోడ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారు. త్వరలో ఈ గ్రామీణ రోడ్లన్నీ పూర్తి అయితే ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యాలకు చేరెందుకు వెలుసు బాటు కలుగుతుంది.2025 సంవత్సరం జనవరి ఫిబ్రవరి మార్చి నెలాఖరుకల్లా కావలి మండలంలోని అన్ని గ్రామాల రోడ్లు శరవేగంగా పూర్తిచేసుకుని కొత్త హంగులతో సరికొత్త ముస్తాబుతో తారు రోడ్లు, అంతర్గత రోడ్లతో గ్రామీణ రోడ్లు సుందరంగా ముస్తాబుకు శ్రీకారం చుడతాయి. కావలి నియోజకవర్గంలో పేద బడుగు బలహీనవర్గాల జననేత బీద మస్తాన్రావు తర్వాత కావలి అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికే గ్రామీణ ప్రాంతాల ప్రజల హృదయాల్లో స్థానం పొందగలిగారు.కావలి అభివృద్ధికి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికే గత ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇచ్చిన హామీలు 90 శాతం పైనే నెరవేర్చిన నాయకుడిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకోవటం గమనార్హం..

చక్రాల వారి ట్రస్ట్ వారిచే విద్య,వైద్య

ప్రోత్సాహక ఆర్థిక సహాయం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: చక్రాల వారి ట్రస్ట్ నిర్వహణలో వారి చేత ఆదిశంకర ధ్యాన మందిరంలో ఆదివారం 29 మంది పేద విద్యార్థులకు విద్య సహాయక ప్రోత్సాహకములు, ఇద్దరికి వైద్య సహాయము కొరకు ఒక్కొక్కరికి 10,000 రూపాయలు చొప్పున మొత్తం మూడు లక్షల పదివేల రూపాయలు మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనందకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందజేయబడినవి. కార్యక్రమమును ప్రారంభిస్తూ మేనేజర్ సి వి ఎల్ నరసింహం విచ్చేసిన ముఖ్య అతిథులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధర్మకర్త మండలి ధ్యాన మందిరం సభ్యులకు స్వాగతాంజలి సమర్పించారు ఈనాడు విద్యా సహాయక ప్రోత్సాహకములు అందుకున్న విద్యార్థులలో ఎంబీబీఎస్ బీడీఎస్ ఎంబీఏ ఎంసీఏ బి సి ఏ ఎం ఎస్ సి బీఫార్మసీ మరియు డిగ్రీ చదువుతున్న విద్యార్థులు కలరని వీరిలో ప్రకాశం కృష్ణా పులివెందుల తూర్పుగోదావరి తిరుపతి జిల్లాల్లో తమిళనాడు తెలంగాణ రాష్ట్రాలలో చదువుతున్న విద్యార్థులు వున్నారని చెప్పారు అధ్యక్షోపన్యాసంలో ఆనంద్ కుమార్ తరచూ మేము చేయుచున్న అభ్యర్థనలకు స్పందించిన12 మంది దాతలు మా ట్రస్టు ద్వారా ఒక లక్ష నలభై వేల ఐదు వందల రూపాయలు ఆర్థిక సహాయకములను అందించినారని వారి పేరిటనే విద్యార్థులకు నగదు పత్రములు అందజేయడం జరిగింది వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి దాతృత్వమునకు శుభాభినందనలు తెలియచేసినారుఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి మాకు సహకరించినచోవచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమందికి సహాయపడు అవకాశము కలదని ట్రస్ట్ కార్యదర్శి శ్రీ ములుముడి ఉదయకుమార్ శర్మ చెప్పారునేడు గన్నవరం రాజశేఖర శర్మ గారికి ధూళిపాళ్ల మైథిలి గారికి వైద్య సహాయం నిమిత్తం నగదు పురస్కారాన్ని పొందారు.విద్యా సహాయకములును స్వీకరించిన విద్యార్థులుఎం వైష్ణవి, ఎం వి రాజేష్, ఎస్ అపూర్వ ,టీవీ హిమజ, జి గాయత్రి, బి ఎల్ మల్లికార్జున, పిఎస్ సాకేత్ డి నితీష్ కుమార్ ,వై హేమ, బి సాయి రాఘవేంద్ర ,వి జాహ్నవి ,ఎం కిరణ్మయి ,టీ అనూలాస్య ,ఎం హర్షిని ఎస్ అభిరామ్,ఆర్.వి ఆశ్రిత, వి వైష్ణవి ,ఎం సాయి కుసుమ ,టీఎస్ రేవంత్,జస్వంత్ ,బి నరేంద్ర, సిహెచ్ వి దేవి ప్రియ , వి ఎన్ఎస్ స్రవంతి ,ఆర్ సాయి లిఖిత, బి సాయి సంతోష్, ,ఈ దీప్తి, వెంకట సాయి...ఈ ఆర్థిక సహాయములనిమిత్తం ట్రస్టునకు విరాళములు అందించిన దాతలుస్వయంపాకుల రాధాకాంత్ యూఎస్ఏ 30000/ చిల్లర రాధారాణి దంపతులు యు యస్ ఏ ?20000ఎం నందగోపాల్ ,కావలి తమ కుమారులు మోహిత్ కృష్ణ లలితా కృష్ణ పేరిట 10000 ,జంధ్యాల శ్రీనివాస్ హైదరాబాద్ 10,000 ,సరస్వతిభట్ల వెంకట శేషయ్య అల్లూరు ప్రకాశంజిల్లా10,000/, ముక్కామల అర్ధనారీశ్వరీతల్లిదండ్రులు రామచంద్రశేఖర్,కళ్యాణి ?10116/ఒంగోలు సాయి భార్గవ్ శ్రీవల్లి అభిప్రభాత్ 10000/పెనుబర్తి రిత్విక్ విష్ణు సాయి పేరిట తల్లిదండ్రులు శ్రీనివాస్ నిర్మల 10232/పొత్తర్ల రవి హర్ష శిల్ప 5116/ డాక్టర్ వై సుదర్శన రెడ్డి 3000/ఒంగోలు రామ సుధాకర్ ?2000/ఈనాటి సమావేశమునకు ట్రస్టుధర్మకర్తలుధ్యానమందిరం కమిటీ సభ్యులతోపాటు ,మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, ఆడిటర్ సూర్యనారాయణ ,జర్నలిస్ట్ జయప్రకాష్ , డాక్టర్ వై సుదర్శన రెడ్డి డాక్టర్ పిఎస్ కార్తీక్ , డాక్టర్ చక్రధరరావు గోవిందరాజు సుభద్రా దేవి,గడ్డం జయలక్ష్మి ,ఇనమనమళ్ళూరు జయలక్ష్మి అన్నవరం సత్యనారాయణ, మైపాడు రాజశర్మ మల్లవరపు లక్ష్మీ నరసింహా రావు ఒంగోలు సుధాకర్ చక్రాలు లక్ష్మీ రమణ మూర్తి పామర్తి లీలా మోహన్ తంగిరాల వేంకట శ్రీకాంత్ విశిష్ట అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పురస్కారములను అందజేశారు

రెండు వాహనాలకు ఒకే నంబర్



విశాలాంధ్ర-కార్వేటినగరం : చిత్తూరు నుండి పుత్తూరు మెయిన్ రోడ్డులోని అమ్మపల్లి క్రాస్ వద్ద ఉదయం వాహన తనిఖీలు నిర్వహించాను, వాహనం తనిఖీ చేస్తున్న సమయంలో రెండు టాటా ఏస్ గూడ్స్ క్యారియర్ వాహనాలు మా వైపు వచ్చాయి, రెండు టాటా ఏసీఈ గూడ్స్ వాహనాలపై ఒకే రిజిస్ట్రేషన్ నంబర్ ఉంది. అప్పుడు నేను చెప్పిన రెండు టాటా ఏస్ గూడ్స్ వాహనాల యజమానిని విచారించగా అతని పేరు. హేమ కుమార్, ఈదువారిపల్లి గ్రామం, నగర్ మండలం, చిత్తూరు జిల్లా, అతను చెప్పాడు. ఒక వాహనం కోసం వాహన రికార్డులను కలిగి ఉండటం అంటే, టాటా ఏస్ గూడ్స్ క్యారియర్ బేరింగ్ రిజిస్ట్రేషన్ . నెం. -5035 మరియు అతని వద్ద మరొక గూడ్స్ వాహనం కోసం రికార్డులు లేవు. కాబట్టి, పోలీసులు చలాన్‌లను తప్పించుకోవడం కోసం, అతను రెండు వాహనాలకు రిజిస్ట్రేషన్ నంబర్. -5035ని ఫిక్స్ చేశాడు.తదుపరి చర్యలు తీసుకునేందుకు రెండు టాటా ఏసీఈ గూడ్స్ వాహనాలను సేఫ్ కస్టడీ కోసం కె నగర్ పీఎస్‌కు తరలించారు.

జి ఏ పద్మనాభయ్య 108వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జీవి పద్మనాభయ్య నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో అత్యంత ముఖ్యులు అని ఆయన గురించి నేటితరం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనావుంది. నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో పద్మనాభయ్య పాత్ర చాలా ప్రాముఖ్యమైనది అలాగే ఆయన రైతాంగ పోరాటం కోసం రైతు సమస్యలపై అధిరుల కృషి చేశారని ముఖ్యంగా నెల్లూరు రూరల్ ప్రాంతాలలోపుచ్చలపల్లి సుందరయ్య, గుజ్జులయల్లా మందరెడ్డి, రామకోటయ్య, బసవ రెడ్డి శంకరయ్య, గునుపాటి రామచంద్రయ్య, వేదాచలం,జక్కా వెంకయ్య లాంటివారందరితో జివి పద్మనాభయ్య కలిసి ఎన్నో పోరాటాలు చేసి తన తుది శ్వాస విడిచేంతవరకు కమ్యూనిస్టు ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ అభివృద్ధి కోసం అభివృద్ధి చేసిన వ్యక్తి అనిసిపిఐ జిల్లా కార్యదర్శి దామాఅంకయ్యఅన్నారు. పద్మనాభయ్య 108వజయంతి సందర్భంగా ఆదివారం నెల్లూరు సిపిఐ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. సిపిఐ నెల్లూరు నగర కార్యదర్శి అరిగేల నాగేంద్రసాయి మాట్లాడుతూ పద్మనాభయ్య నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో ఎన్నో ఉదుదుడుకులు ఎదుర్కొనడమేకాక కొంత కాలం రహస్య జీవితాన్ని కూడా గడిపారు. ఆయన సర్వేపల్లి నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ముత్తుకూరు కేంద్రముగా నాడు ఎన్నో గ్రామాలలోతిరిగిపని చేసేఅవకాశంతనకుకలిగిందని అన్నారు. ముఖ్యంగా రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధుడు పద్మనాభయ్య, ముఖ్యంగా హరిజనుల సమస్యలపై ఆయన ఎన్నో ఉద్యమాలు నడపమడమే కాక ఆ ప్రాంతంలో ఒక గుంటలో పశువులకు, గ్రామ ప్రజల త్రాగునీటికి ఒకటే గుంట ఉండడంతోఆగుంటలోనినీరే త్రాగుటవలన ఆ ప్రాంత ప్రజలు పలు అనారోగ్యానికి గురి కావడంపై ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్లిన వారు స్పందించకపోవడంతో ఆరు నెలల కాలం సుదీర్ఘ పోరాటం చేసి ఆప్రాంత ప్రజలకు మంచినీటి వసతిని కల్పించినటువంటి వ్యక్తి పద్మనాభయ్య అని అన్నారు. సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ పద్మనాభయ సర్వేపల్లి నియోజకవర్గం లో పోటీ చేసిన సమయంలో ఆ ప్రాంతంలో ఒక టీం గా ఆయన ఎన్నికల ప్రచారంలో పనిచేసే అవకాశం తనకు కలిగిందని పద్మనాభయ నెల్లూరు రూరల్ మండలంలో ఇందుకూరుపేట ప్రాంతాలలో ఎంతో మంది రైతులకు పేదలకు భూములు ఇప్పించుటమే కాక ఎన్నో రైతాంగ పోరాటాలను చేసి రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ఆయన ఎంతో కృషి చేశారు అన్నారు. విశాలాంధ్ర జిల్లా విలేఖరి దయాశంకర్ మాట్లాడుతూజి ఏ పద్మనాభయ్య కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కానేకాక విశాలాంధ్ర దినపత్రిక విలేకరిగా కూడా కొంతకాలం పని చేశారని ఆయన సుదీర్ఘకాలం రైతాంగ సమస్యలపై పోరాటం చేసి రైతు సంఘాల సమన్వయ సమన్వయ సమితికి నెల్లూరు జిల్లాకు అధ్యక్షులుగా కూడా పనిచేశారని ఈరోజు నెల్లూరు జిల్లా రైతు ఉద్యమ చరిత్రలో ముఖ్యంగా నెల్లూరు రూరల్ మండలం ఇందుకూరుపేట మండలం లలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికికృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ఏఐటియుసి గౌరవాధ్యక్షులు కె ఆంజనేయులు మాట్లాడుతూ తను విద్యార్థిగా ఆత్మకూరులో ఉన్నప్పుడు మోతుబోదు శంకరయ్య, జివిపద్మనాభయ్య గార్ల ఆధ్వర్యంలో రాజకీయ హాజరయ్యే అవకాశం తనకు కలిగిందన్నారుఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ షాన్ వాజ్, సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సిరాజ్, నెల్లూరు నగర సిపిఐ నాయకులు జిలాని ఖాన్,ముక్తియార్, సుబ్బా రాయుడులతోపాటు జివి పద్మనాభయ్య కుమారుడు సుధీర్, మనవడుకుటుంబసభ్యులు తో పాటు పలువురు సిపిఐ నెల్లూరు నగర నాయకులు పాల్గొని పద్మనాభయకు ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జివిపద్మనాభయ్య కుమారుడు సుధీర్ తన తండ్రి పేరు మీదా 25 కుర్చీలు అంద చేస్తాను అని తెలిపారు.

కేంద్ర మంత్రి పదవి నుండి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ని అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విశాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. బాబా సాహెబ్ అంబేద్కర్ని అవహేళన చేస్తూ మాట్లాడినందుకు నిరసనగా ఈరోజు కందుకూరులో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుంచి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించబడింది. ర్యాలీ అనంతరం మాట్లాడిన ఐక్యవేదిక నాయకులు అంబేద్కర్ ని అవహేళనగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ని భర్తరఫ్ చేయాలని అమిత్ షా భారత ప్రజలకి క్షమాపణ చెప్పాలని, భారత ప్రజలకి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాన్ని ఇచ్చినటువంటి భారత రాజ్యాంగాన్ని సమస్త ప్రజలు కాపాడుకోవాలని తెలిపారు.ఈనాటి ఈ నిరసన ర్యాలీలో ఏ ఏ డి అసోసియేషన్ నుంచి చిరంజీవి రామారావు బి టి ఏ ఉపాధ్యాయ సంఘం నుంచి కల్లగుంట మోహన్ రావు షేక్ అబ్దుల్లా మాల మహానాడు ఉద్యోగుల సంఘం నుంచి శ్రీరాములు కట్ల రమేష్, సిపిఎం నుంచి జి వెంకటేశ్వర్లు ఎస్.కె గౌస్, సిపిఐ నుంచి సురేష్ బాబు మాలకొండయ్ అంఆద్మీ పార్టీ నుంచి నేతి మహేశ్వర రావు కాంగ్రెస్ పార్టీ నుంచ చందర బోయిన నరేష్ విసికె పార్టీ నుంచి ఆదినారాయణ అడ్వకేట్స్ అసోసియేషన్ నుంచి కిషోర్ చార్వాక అంబేద్కర్ బుద్దిస్ట్ అసోసియేషన్ నుంచి గుండ్ల హరిప్రసాద్ మల్లికార్జున్ సామాజిక ఉద్యమకారులు పాలేటి కోటేశ్వరరావు బి వెంకటేశ్వర్లు యువజన సంఘాల నుంచి సూర్యనారాయణ సిఐటియు నుంచి కుమార్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

గ్రామ పంచాయతీ కార్యాలయము, కరేడు

టెండరు ప్రకటన

అర్.ఓ.సి.నెం: 16/2024, తేది: 21-12-2024.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలములోని కరేడు గ్రామ పంచాయతీ నందు 2024-2025 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు తేది : 28-12-2024 మధ్యాహ్నం 2-00 గం//లకు పంచాయతీ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-00 గం//లకు గ్రామ పంచాయతీ సర్పంచ్ గారి సమక్షములో టెండర్లు తెరవబడును. ఆసక్తి గలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండరు ధరావత్తు చెల్లించి రశీదును టెండరు షెడ్యూల్‌కి జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

ప.నెం	వివరము	ధరావత్తు
1.	కరేడు గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు అవసరమైన పి.హెచ్. సామానులు మరియు బ్లీచింగ్ మరియు సున్నము సప్లై చేయుట.	రూ.2,000/-
2.	కరేడు గ్రామ పంచాయతీనకు 2024-2025 సంవత్సరమునకు పి.హెచ్.సిబ్బంది మరియు ఇతర సిబ్బందికి దుస్తులు, కొబ్బరినూనె, సబ్బులు పాదరక్షలు వగైరాలు సప్లై చేయుట.	రూ.2,000/-

షరతులు:-

1. టెండరు దారులు జి.యస్.టి., పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను.
2. టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను.
3. గ్రామ పంచాయతీకి ప్రదానముగా కావలసిన పి.హెచ్. సామానులు సున్నం, బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ మరియు సోడియం హైపో క్లోరైడ్ మొ//న వాటికి ఎక్కువ ధరలు కోడ్ చేసి మిగిలిన వాటికి తక్కువ ధరలు కోడ్ చేసి టెండరు పొందుటకు టెండరు దారు ప్రయత్నించుటకు పంచాయతీ అంగీకరించబడదు.
4. సరఫరా చేయబడు ప్రతి వస్తువు సరియైన క్వాలిటీ మరియు క్వాంటిటి కలిగి యుండవలెను.
5. రవాణా ఖర్చులు టెండరుదారులే భరించవలెను.
6. సప్లై ఆర్డరు మరియు అగ్రిమెంటుకు అనుగుణంగా టెండరుదారులు వస్తువులను సరఫరా చేయవలసి ఉంటుంది.
7. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి పేమెంట్ చెయ్యబడును.
8. టెండరును ఆమోదించుట లేదా తిరస్కరించే అధికారం గ్రామ పంచాయతీకి కలదు.
9. అనివార్య కారణముల వలన టెండరు తేదీని రద్దుపరచే అధికారము పంచాయతీ కార్యదర్శి గారికి కలదు.

(సం)
శ్రీ పి.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, కరేడు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం చముదు గుంట లోని జిల్లా సైన్స్ సెంటర్ లో ఆదివారం జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రవేత్త డాక్టర్ రామానుజన్ చేసిన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. విద్యార్థులకు గణితం యొక్క ఆవశ్యకత, నిత్య జీవితంలో గణిత ప్రాముఖ్యత గురించి డిసిఇబి సెక్రటరీ తాతా రామ్ కుమార్, రాపూరు మండలం గోనుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సైన్స్ ఆఫీసర్ కరుణాకర్ రెడ్డి, విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ పల్లిపాడు శ్రీ పూండ్ల రమేష్ ,ప్రధానోపాధ్యాయులు యం.వి.చలపతి (గంగ పట్నం), నరసింహమూర్తి (మర్రిపాడు) ,రమేష్ (మనుబోలు), గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేనకు కార్యకర్తలే అండ

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీకి కార్యకర్తలు ఎంతో అండగా ఉన్నారని,గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. వెంకటాచలం మండలం కంటేపల్లిలో ఇటీవల జరిగిన సాగునీటి సంఘం అధ్యక్షులు ఎన్నికల్లో సాగునీటి సంఘం డైరెక్టర్గా జనసేన పార్టీ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన బోనుబోయిన మాధవయ్యనీ తన నివాసం వద్ద సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో కూటమిలో భాగమైన జనసేన పార్టీ నుంచి చైర్మన్ గా ఏకగ్రీవమైన బోను బోయిన మాధవయ్యని స్వగ్రామం కంటే పల్లి నందు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం అదేవిధంగా రాబోయే రోజుల్లో జనసేన పార్టీ నీ గ్రామస్థాయి నుండి బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్ళతం జరుగుతుందని ఆయన తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గం లో నీటి సంఘాలలో ఏకగ్రీవాలైనటువంటి జనసేన పార్టీ నాయకులందరికీ కూడా ఇదేవిధంగా సత్కార కార్యక్రమాన్ని కొనసాగించి వాళ్ళందరికీ కూడా అండగా ఉంటామని తెలిపారు. అలాగే కార్యకర్తలు కూడా పార్టీని గ్రామీణ ప్రాంతాల్లో కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు,సందురి శ్రీహరి, స్థానికులు ఆస్తోటి రవికుమార్ మండల నాయకులు చల్లా చెంచయ్య, రామిరెడ్డి, మణి, ముత్తుకూరు మండల నాయకులు బాల అశోక్, కావలి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు :నెల్లూరు రూరల్ 29వ డివిజన్ కి చెందిన నవీన్ రెడ్డి, గీతాకృష్ణ రూపొందించిన గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్ లను నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కటి క్యాలెండర్‌ను రూపొందించారని అభినందించారు. ప్రతి డివిజన్లో నాయకులు ప్రజలతో మమేకమై అందు బాటులో ఉండాలన్నారు. గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం అద్భుతంగా సాగుతుందన్నారు. అనంతరం 29వ డివిజన్‌కు చెందిన యువనేత నవీన్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం వెనక కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. చరిత్రలో శ్రీరాముడికి లక్ష్మణుడు లాగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిరంతరం అన్న శ్రీధర్ రెడ్డి వెనక అండదండగా ఉన్నారన్నారు. టిడిపి నాయకులు గీతా కృష్ణ మాట్లాడుతూ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గడపగడప కార్యక్రమంకు పెద్ద ఎత్తున స్పందన లభిస్తోందని భవిష్యత్తులో కూడా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఈ క్యాలెండర్లను రూపొందించామని రూరల్ నియోజకవర్గం లోగడపగడపకు వీటిని పంపిణీ చేస్తామనితెలియజేశారు.టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కనుపర్తి గంగాధర్, టిడిపి 29వ డివిజన్ ఇంచార్జ్ గుద్దేటి చెంచయ్య, టిడిపి మైనార్టీ అధికార ప్రతినిధి అస్లాం, నారాయణరెడ్డి నరేందర్ రెడ్డి రవి కుమార్ రెడ్డి మౌలాలి షాజహాన్ శివ గోవర్ధన్ చంద్ర, వెంగ బాబు, కృష్ణ ,మస్తాన్ వలి, దస్తగిరి, వినయ్, రజిని తదితరులు పాల్గొన్నారు

బలిజల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

రాయలసీమ బలిజ మహాసభ అధ్యక్షుడు వెలిశెట్టి శ్రీహరి రాయులు

విశాలాంధ్ర -కావలి : ఈనెల 29 ఆదివారం ఉదయం పది గంటలకు నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం దగ్గర ఉన్న కాపు (బలిజ)భవన్ నందు బలిజల ఆత్మగౌరవ సభను నిర్వహిస్తున్నామని ఈ సభకు బలిజ సోదరులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని రాయలసీమ బలిజ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు వెలిశెట్టి శ్రీహరి రాయలు, కాపు నేతలు పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాపునాడు చైర్మన్ మిరియాల వెంకటరావు 85వ జయంతి, విజయవాడ శాసనసభ్యులు వంగవీటి మోహన్ రంగారావు 36వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు కాపు భవన్ లో బలిజల ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు హాజరవుతారని తెలిపారు. అలానే తిరుపతి శాసనసభ్యులు అరని శ్రీనివాసులు, టిటిడి పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ,శాసన మండలి సభ్యులు సి రామచంద్రయ్య ,కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాబాబు తోపాటు అనేకమంది మాజీ శాసనసభ్యులు, అతిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిధులు చేతుల మీదుగా బలిజ పేద, మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, టాలెంట్ అవార్డులు, బలిజ బంధు పురష్కరాలు అందజేసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన బలిజ కుటుంబ సభ్యులందరికీ మధ్యాహ్నం విందును కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి బలిజ సోదరులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నువ్వుశెట్టి జనేష్, పాలడుగు వెంకటేశ్వరరావు, తోట ప్రభాకర్ రావు, పసుపులేటి శ్రీనివాసులు,కూనపురెడ్డి కేశవరావు,తోకల వెంకటేశ్వర్లు,బచ్చు ఉమా రాజు రాయల్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన రామిశెట్టి

విశాలాంధ్ర-బిట్రగుంట: జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 4 నెలలుగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని శనివారం ట్రస్ట్ అధినేత రామిశెట్టి వెంకట సుబ్బారావు పరిశీలించాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి గంగాధర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా విద్యాశాఖాధికారి జయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుట్టు శిక్షణ బాలికలకు చాలా ఉపయోగకరమన్నారు. చైర్మన్రామిశెట్టి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని అవకాశాలు అంది పుచ్చుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు, మంచిపేరు తీసుకుంావాలన్నారు. పై కార్యక్రమంలో సరస్వతి నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ మద్దూలూరి ప్రసాదరావు, ట్రస్ట్ కన్వీనర్ మెతుకు రాజేశ్వరి, సభ్యులుగండే భవాని, కుట్టు శిక్షకురాలు రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పెన్నాడెల్టా వైస్ చైర్మన్‌గా బీదగిరిధర్ ఎన్నిక

విశాలాంధ్ర -కావలి: ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా అవకాశం కల్పిం చిన తెలుగుదేశం పార్టీ అధి ష్టానంకు సదా రుణపడి ఉంటానన్నారు. పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా ఎన్నిక సజావుగా సాగేందుకు పూర్తి స్థాయి తోడ్పాటు అందించిన జిల్లా మంత్రులకు, గౌరవ శాసనసభ్యులకు,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్, అధికారులను సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. పెన్నా డెల్టా పరిధిలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు, రైతు కళ్ళలో ఆనందం నింపేందుకు శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని తెలిపారు.

చంద్రశేఖర్రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన సిద్దిక్

విశాలాంధ్ర -నెల్లూరు :నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వైసీపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సిద్దిక్కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారులి సిద్దిక్ గారికి అభినందనలు తెలియజేసి.. మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుసేని, మైనార్టీ నాయకులు అబ్దుల్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ అంబేద్కర్‌ను నిరంతరం అవమానించింది

విశాలాంధ్ర -కావలి: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కావలి పట్టణ అధ్యక్షులు కుట్టబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన ఆదివారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో అడ్డగోలు రాజకీయాలు చేస్తున్న రాహుల్ గాంధీ పై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తూ నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను దేశ చరిత్రలో అత్యంత అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. మంత్రి పదవికి రాజీనామా చేసేలా ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చి కేంద్ర మంత్రివర్గం నుంచి బయటకు పంపించిందని ధ్వజమెత్తారు. సొంత కుటుంబ సభ్యులకు భారతరత్న ఇచ్చుకొని అంబేద్కర్ ను విస్మరించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు వారసులమని చెప్పే ప్రయత్నం చేస్తుందన్నారు. రెండుసార్లు అంబేద్కర్ ను ఓడించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్ ని ఓడించడమే కాకుండా తమ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ భారతరత్న ఇచ్చుకుందని తెలిపారు. ఈ దేశ రాజ్యాంగ నిర్మాతకు అంబేద్కర్ కు కాంగ్రెస్ పార్టీ ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ నేతలు బిఆర్ అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటున్నారని అన్నారు. అంబేద్కర్ నడియాడిన ప్రాంతాలను పంచ తీర్థాలుగా బిజెపి సర్కార్ అభివృద్ధి చేసిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచిన కాంగ్రెస్ పార్టీ చరిత్రను వాస్తవాలు చిట్టాను అమీత్ షా రాజ్యసభలో బయటపెట్టారని, అది చూసి కాంగ్రెస్ నేతలు బిత్తర పోయారని అన్నారు. రాజ్యసభలో అమిత్షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహా కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, కావలి అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్ర , ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, వాయుగండ్ల సుధీర్, కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, బీజేవైఎం కూడా పట్టణ అధ్యక్షులు పంది వెంకట సాయి మేఘనాథ్ మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు మేదరమెట్ల మణిదీప్, సీనియర్ నాయకులు మట్ట మల్లికార్జున, పాదర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

అద్వైత్ భారత్ నవల ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: జిల్లా గ్రంథాలయంలో ఆదివారం చతుర్వేదుల చెంచు సుబ్బయ్యశర్మ రచించిన నవల “అద్వైత భారత్” నవల పెన్నా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. భిన్నత్వంలో ఏకత్వం అన్న అంశం మీద ఈ నవల రాయబడింది అని స్టూడెంట్స్‌కి సోషల్ సబ్జెక్ట్‌కి కావలసిన సమాచారం దీంట్లో ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. పుస్తక ఆవిష్కరణ గోవిందరాజు సుభద్రా దేవి పుస్తక సమీక్ష అవ్వార్ శ్రీధర్ బాబు నవల గురించి చిన్ని నారాయణరావు పొట్లూరు సుబ్రహ్మణ్యం, గంగిసెట్టి శివ కుమార్ ప్రసంగించారు. మొదటి ప్రతి మొపూరు పేంచల నరసింహం స్వీకరించారు. కవి సమ్మేళనం నిర్వహణ తోటసులోచన వ్యాఖ్యానం చీమకుర్తి నిర్వహించారు. రచయిత చెంచుసుబ్బయ్య శర్మ మాట్లాడుతూ తాను నెల్లూరు వాస్తవుడని వృత్తి రీత్యా ఇంజనీరు అవడం వల్ల తాను అన్ని ప్రాంతాల గురించి అవగాహన ఉండడం జరిగిందని అన్నారు. మతపిచ్చి, కులపిచ్చి, స్వార్థం, మోసం, దగా రూపుమాపడానికి సాగించిన సమరమే ఈ నవల సారాంశం అన్నారు.

డిమార్ట్‌లో తనిఖీలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నగరంలోని ప్రముఖ వ్యార సంస్థ డి మార్ట్ లో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్‌చైతన్య, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావులు సంయుక్తంగా శనివారం సాయంత్రం తనిఖీలు ని . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల ఫిర్యాదు మేరకు డీ మార్ట్‌లో ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తున్నామని, అందులో భాగంగా ఎక్స్పైరీ డేట్ ఉన్నప్పటికీ లయన్ డేట్స్ ప్యాకెట్లు నాణ్యత కోల్పోయి వినియోగించడానికి పనికిరానివిగా ప్రాథమికంగా తేల్చామని తెలిపారు. ప్యాకెట్లను తమతో తీసుకెళ్లి ల్యాబ్‌ల ద్వారా పరీక్షలు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోనున్నామని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా బ్రెడ్ ప్యాకెట్స్ ఎక్స్పైరీ డేట్ రేపటికి ఉండగా ఈరోజు కూడా వినియోగదారులకు అందుబాటులో ప్రదర్శించడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నామని వారు తెలిపారు. పూర్తిస్థాయి నివేదిక అందుకున్న తర్వాత తగిన నోటీసులు జారీ చేసి సంస్థపై చర్యలు తీసుకుంటామని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు వీడ్కోలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ నేషనల్ కెడేట్స్ ట్రూఫ్ 34(ఏ) బెటాలియన్ పరిధిలో ఉత్తమ సాధనలో బెస్ట్ టీమ్ గా ప్రఖ్యాతి గాంచిందని సుబేదారు ఇంద్రజిత్ ప్రశంసిం చారు. ఫైనల్ ఇయర్ విద్యార్థుల ఎన్ సి సి ట్రూప్ కి జూనియర్ ట్రూఫ్ లు ఆదివారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుబేదారు ఇంద్రజిత్ ప్రకాశం ఎన్సిసివిద్యార్థులను ప్రశంసలతో ముంచెత్తారు. కాలేజీ ఎన్సిసి ఇన్ చార్జి తో పాటు యాజమాన్యం విద్యార్థులకు, తమకు అందిస్తున్న సహకారం అనన్యమని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలలో జాతీయ స్థాయిలో జరిగే ట్రెక్కింగ్ (పర్వతారోహణ)కు కాలేజీ విద్యార్థులు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. అలాగే రైఫిల్ షూటింగ్ లో కూడా ప్రకాశం ఎన్సిసిఉన్నతాధికారుల మెప్పు పొందారన్నారు. ప్రకాశం లో ఎన్సిసి నిర్వహణ, క్యాడేట్స్ సహకారం యాజమాన్యఆసక్తి ఫలితంగా ఈ ఏడాది కంబయినేడ్ ఎన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.

అరిగెల సాయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు: సిపిఐ నగర కార్యదర్శి, దినెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ అరిగెల నాగేంద్ర సాయికికి పలువురు జన్మదిన శు భాకాంక్షలు తెలియజే శారు. ఈసందర్భంగా సత్కరించరు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి మాల కొండయ్య ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సిబ్బంది,పలువురు న్యాయవాదులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్మార్ట్ మీటర్లకు ఎటువంటి రుసుము చెల్లించనవసరంలేదు:ఎస్ఈ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:విద్యుత్ భవన్లో సూపరిండెంట్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ జిల్లాలో కొత్త సర్వీసులకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటిరి కమిషన్ వారు నిర్దేశించిన రేట్లు ప్రకారమే వినియోగదారులు చెల్లించాలని అలా కాకుండా సంస్థ ఉద్యోగులు ఎవరైనా ఎక్కువ చెల్లించాలని అడిగినచో వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. 4 కిలో వాట్స్ వరకు సింగల్ ఫేస్ సర్వీస్ ఇవ్వబడుతుందని, 5 కిలోవాట్ దాటిన వారికి త్రీఫేస్ సర్వీస్ ఇవ్వబడుతుందని తెలిపారు. గృహాలకు డెవలప్మెంట్ చార్జెస్ క్రింద మొదటి కిలోవాటుకు 1500 ఆ తర్వాత ప్రతి కిలోవాటుకు 2000 రూపాయలు, సెక్యూరిటీ డిపాజిట్ కిలోవాటుకు 200రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. కమర్షియల్స్ వారు డెవలప్మెంట్ చార్జెస్ 2000 రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ కింద 800 రూపాయలు కిలోవాటుకు చెల్లించవలసి ఉంటుంది త్రీఫేస్ సర్వీసు మినిమం 5 కిలో వాట్స్ దాటిన వారికి మాత్రమే ఇవ్వబడుతుంది. గృహాలకు త్రీఫేస్ కావలసినవారు పై విధంగానే ఒక కిలోవాట్ కు డెవలప్మెంట్ చార్జెస్ 2000 సెక్యూరిటీ డిపాజిట్ 200 కట్టవలెను. త్రీఫేస్ కమర్షియల్ వారు ఒక కిలోవాట్ కు డెవలప్మెంట్ చార్జెస్ 2000 సెక్యూరిటి డిపాజిట్ 800 కట్టవలెను. అలాగే అగ్రికల్చర్ సర్వీస్ వాళ్లు కిలోవాటుకు 1500 రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ 60 రూపాయలు చెల్లించవలెను. ఈ రేట్లకి మించి సిబ్బంది ఎవరైనా ఎక్కువ కట్టమని అడిగినచో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసి సంస్థకు మరియు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. వినియోగ దారునికి సంతృప్తికర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. వినియోగదారులు స్మార్ట్ మీటర్లకు ఎటువంటి రుసుము చెల్లించన వసరం లేదని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లను డిపార్ట్మెంట్ వారే బిగిస్తారని తెలియజేశారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు లోను కావద్దని, ఎటువంటి రుసుము మీ దగ్గర వసూలు చేయమని ఇది పూర్తిగా డిపార్ట్మెంట్ వారే మీటర్లను బిగిస్తారని కాబట్టి ఈ విషయంలో ఎటువంటి సందేహం పడవద్దు అని తెలియజేశారు. ఈ స్మార్ట్ మీటర్ల వల్ల చాలా ఉపయోగం ఉన్నదని ఈ స్మార్ట్ మీటర్ నెల చివరి రోజు అనగా 30వ తేదీ కానీ 31వ తేదీ కానీ అర్ధరాత్రి 12 గంటలకు ఎంత రీడింగ్ ఉన్నదో అదే రీడింగ్ తో బిల్లింగ్ జరుగు తుందని అనగా మొదటి వారంలో ఎప్పుడు రీడింగ్ తీసిన ఫైనల్ రీడింగ్ 31వ తేదీ అర్ధరాత్రి రికార్డ్ అయిన రీడింగ్ తోనే బిల్లింగ్ జరుగుతుందని తెలిపారు. ఖచ్చితమైన రీడింగ్ కోసమే ఈ స్మార్ట్ మీటర్ ను బిగిస్తున్నారని తెలిపారు.

దారి దోపిడీ దొంగలు ఘరానా మోసం

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రంలోని కిరాణా కొట్టులో దారిదోపిడి దొంగలు ఘరానామోసానికి పాల్పడ్డారు. మర్రిపాడు వాసి అబ్బీశెట్టి కిరాణాషాపులో 15వేల రూపాయల సిగరెట్స్ ని ముగ్గురు దారిదోపిడి దొంగలు తీసుకొని పరరైయ్యారు. షాప్ వద్దకు కొనుగోలుదారులుగా వచ్చి సిగరెట్స్ పార్సెల్ తీసుకొని డూప్లికేట్ ఫోన్‌పేతో ఖాతాతో యజమానిని మైమరపించి దొంగలు బద్వేల్ వైపు బైక్‌పై ఉడాయించారు. తెరుకున్న షాప్ యజమాని దారిదోపిడి దొంగలను కొద్దిదూరం వెంబడించిన ఫలితం లేకపోయింది. బాధితుడు పోలీసులకు పిర్యాదు చేయగా సెంటర్లోని బేకరీలో ఉండే సీసీ కెమెరాలో ముగ్గురు దొంగలు బైక్‌పై వెళ్లే వీడియో ను పోలీసులు పరిశీలిస్తున్నారు.

విశ్వసాయిలో ఘనంగా

శ్రీనివాసరామానుజ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: విశ్వసాయిలో ఘనంగా శ్రీ శ్రీనివాసరామానుజ 137వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ వైస్ చైర్మన్ కృష్ణమోహన్‌లు గణిత శాస్త్రంలో ఆయన చేసిన సేవలను గురించి వివరించారు. భవిష్యత్ తరానికి ఆయన జనరల్ శాస్త్రం పై ఒక మార్గదర్శాన్ని నిర్దేశించారని ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.

సంయుక్త సేవా సంస్థ ద్వారా

పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర -కావలి : ఈరోజు కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆయన గురించి పోటీ నిర్వహించి బహుమతి అందజేయడం జరిగింది . రెండవ కార్యక్రమం కావలి పట్టణం ఇందిరా నగర్ నివాసులు నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు మరియు సంయుక్త సేవా సంస్థ సభ్యులైనటువంటి గంధం ప్రసన్నాంజనేయులు వారి తమ్ముడు కావలి మొదటి నేత్ర దాత గంధం వీరాంజనేయులు జన్మదినం సందర్భంగా పట్టణంలోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థు లకు అన్నదానం చేయడం జరిగింది. అనంతరం మరో దాత కచ్చేరి మిట్ట నివాసులు శాంతి వర్ధన్ క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని వారి తాతయ్య నానమ్మ లిశామ్యూల్ - క్రిష్టియానలి పేర్లు మీద పెంకుల ప్యాక్టరీ చెరువు కట్ట గిరిజనులకు, శివరామ సుబ్బయ్య కాలనీలోని గిరిజనులకు, జంగాల కాలనీలోని పేదలకు దుప్పట్లు వితరణ చేయడం జరిగింది. పై కార్యక్రమాల్లో గంధం ప్రసన్నాంజనేయులు, విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎన్ ప్రసాద రావు, మల్లేశ్వర రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ సంఖ్యాశాస్త్రంలో రామానుజన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 1962వ సంవత్సరంలో రామానుజన్ 75వ జన్మదినం నాడు స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయడమేకాకుండా 125వ జయంతి సందర్భంగా 2012ను జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ గణితంలో ముందుకు సాగాలని, గణితం బాగా నేర్చుకుంటే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందవచ్చునని తెలిపారు. నేడు జరిగిన పోటీలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రణవి శ్రీనివాస రామానుజన్ గురించి రూపొందించిన చిత్రపటానికి బహుమతి అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రణవి ని అభినందించారు. అలాగే నేడు గంధం వీరాంజనేయులు జన్మదినం సందర్భంగా వారి అన్నయ్య గంధం ప్రసన్నాంజనేయులు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గంధం వీరాంజనేయులు మన కావలి మొదటి నేత్ర దాత కావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు కి వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.